క్లుప్తంగా

జిల్లా కోర్టు నూతన భవన నిర్మాణానికి సహకరించాలి

భువనగిరి క్రైమ్ : జిల్లా కోర్టు నూతన భవన నిర్మాణానికి సహకరించాలని కోరుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బబ్బూరి హరినాథ్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు కలకుంట్ల జయ, న్యాయవాదులు కుక్కదువు సోమయ్య, బొమ్మ వెంకటేశ్, లింగయ్య, జూకంటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

వసతులు కల్పించాలి

భువనగిరిటౌన్ : ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వసతులు కల్పించాలని కోరుతూ వాకర్స్ , క్రీడాకారులు ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తంగళ్లపల్లి రవికుమార్, జహంగీర్, పిట్టల బాలరాజ్, సందిల్ల బాలరాజ్, నీలం రమేష్ , సామల భాస్కర్, సోమయ్య, కృష్ణ యాదవ్, దేవరకొండ నరసింహ చారి, చిన్నగారి బలరాం, కృష్ణంరాజు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

ఆలేరురూరల్ : మున్సిపాలిటీ పరిధిలోని మైత్రికాలనీలో కుక్కల బెడద అరికట్టాలని కోరుతూ ఆ కాలనీవాసులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ కె.లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లా మహేందర్ రెడ్డి, బాసెట్టి రమేష్, కమలాకర్, ఆంజనేయులు, శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

మోత్కూరు: మోత్కూరు మండలం నుంచి బదిలీ, పదోన్నతులపై ఇతర ప్రాంతాలకు వెళ్లిన పలువురు ఉపాధ్యాయులను ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌జీటీయూ మండల అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, మల్లయ్య, కృష్ణయ్య, జి.శ్రీనివాసరావు, ఝాన్సీరాణి, రవీందర్‌రెడ్డి, జానయ్య, లింగస్వామి బి.హన్మంతు, పి.సుధాకర్, కుమారస్వామి, నర్సయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

చౌటుప్పల్ : వార్డు పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని బీజేపీ మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు అన్నారు. పట్టణ కేంద్రంలోని 11వ వార్డు పరిధిలో మంగళవారం ఆయన పర్యటించారు.

యాదగిరిగుట్టలో పలు ఇళ్లలో చోరీ

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట పట్టణంలోని పట్టణానికి చెందిన భూపతి రవీందర్, రాగీర్ రాజు, బాలకృష్ణ తమకు ఇళ్లకు తాళాలు వేసి వెళ్లగా.. గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం అర్ధరాత్రి వారి ఇళ్లలో చొరబడి బంగారం, వెండితో పాటు నగదు చోరీ చేశారు. బాధితులు మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ రమేష్ తెలిపారు. చోరీకి గురైన సొత్తు వివరాలు లెక్కిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి'

ఆత్మకూరు(ఎం): ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కుమ్మరికుంట్ల గణేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాదిగల ఓట్ల మీద ఉన్న శ్రద్ధ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఎస్సీ వర్గీకరణపై లేదని ఆయన విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణ చేస్తానని మాయ మాటలు చెప్పి మూడు సార్లు అధికారంలోకి వచ్చి ఎస్సీలను మోసం చేశారన్నారు. ఈ నెల 19న యాదగిరిగుట్టలో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల ఇన్‌చార్జ్ మేడి శ్రీనివా స్, రవీందర్, ఎల్లయ్య, మేడి చంద్రయ్య, నర్సింహరావు, ముత్తయ్య పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఫొటో గ్రాఫర్లు

బీబీనగర్: ఈ నెల 26,27,28వ తేదీల్లో హైదరాబాద్‌లో జరుగనున్న ఫొటో ఎక్స్‌పోకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను మంగళవారం మండల ఫొటో గ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మాధవరెడ్డి, నర్సింహా రెడ్డి, శివ రాంరెడ్డి, బాలకృష్ణ, బాల్‌రాజు, శ్రీనివాస్, నవీన్, దశరథ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐకి సన్మానం

రాజాపేట : రాజాపేట ఎస్‌ఐ ఉపేందర్ యాదవ్‌ను మంగళవారం బీజేపీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దాచపల్లి రాజు, కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బింగి శ్రీనివాస్, బూర్గు శేఖర్‌రెడ్డి, వేముల శ్రీనివాస్ గౌడ్, కటుకం బాలరాజు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన పృథ్వీరాజ్

రామన్నపేట : పట్టణానికి చెందిన టీపీసీసీ మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్ మంగళవారం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాగరిగారి ప్రీతంను హైదరాబాద్‌లోని ఆయన చాంబర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

● ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. ఇంటింటి మొక్కలు పంపిణీ చేసి, వాటి సంరక్షించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. భవిష్యత్ తరాలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గంగధర్, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

బొమ్మలరామారం(తుర్కపల్లి) : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.తుర్కపల్లి మండలంలోని తిరుమలాపురంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నతో కలిసి పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మండలంలోని గంధమల్ల, బద్దు తండాలో డీ ఫ్లోరైడ్‌వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. గంధమల్ల నుంచి భువనగిరి బస్సు సర్వీస్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



భువనగిరిటౌన్ : విద్యార్థులతో కలిసి మొక్క నాటుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



బొమ్మలరామారం : మొక్క నాటుతున్న ప్రభుత్వ విప్ ఐలయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



అడ్డగూడూరు: ధర్మారంలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు : ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో నిర్వహించిన వన మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ధర్మారం – లక్ష్మీ దేవికాల్వ రోడ్డు వెంట మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు. పర్యావరణ పరిక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేశగిరిరావు, ప్రత్యేకాధికారి డి. అవిలయ్య, ఎంపీడీఓ శంకరయ్య, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఏపీఎం రవీందర్, ఎంపీఓ ప్రేమలత , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య, గిరిబాబు ,ఫీల్డ్ అసిస్టెంట్ నాగయ్య, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, లింగాల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

రాజాపేట : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం మండలంలోని పొట్టిమర్రివద్ద కోతకు గురైన కట్టుకాల్వను పరిశీలించారు. కట్టుకాల్వ మరమ్మతుల కోసం మంత్రితో మాట్లాడి రూ. 10లక్షలు మంజూరు చేయించారు. పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతి నిర్మాణ పనులు పూర్తి కావాలని ఐ బీ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, నాయకులు సిలివేరు బాలరాజు గౌడ్, బల్ల యాదేష్, ఇంజ నరేష్, గొల్లపల్లి రాంరెడ్డి, మోత్కుపల్లి ప్రవీన్, చిన్నపోచయ్య, గణేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పొట్టిమర్రి వద్ద కట్టుకాల్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

యాదగిరిగుట్ట: మండలానికి చెందిన పలువురికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అందజేశారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

రైతులు అపోహలు నమ్మొద్దు

భువనగిరిటౌన్ : రుణమాఫీపై ప్రతిపక్ష పార్టీలు అనవసర రాద్ధాంతాలు చేస్తున్నాయని రైతులు అపోహలు నమ్మొద్దని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ అమలు చేస్తోందన్నా రు. ప్రతిపక్ష పార్టీలకు రుణమాఫీ అమలు పైన బురదచల్లే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు.

ఎమ్మెల్యేకు వినతి

భువనగిరిటౌన్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పూర్వ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పూర్వ వీఆర్‌ఓల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శ్రీశైలం, బాలకృష్ణ, శ్రీనివాస్ రాష్ట్ర , కృష్ణ ,నరసింహారెడ్డి ,రమేష్ అహ్మద్, ఉపేందర్ ,శంకర్, బాలయ్య పాల్గొన్నారు.

కానిస్టేబుళ్లపై దాడిచేసిన నిందితుల రిమాండ్

వలిగొండ : విధుల్లో భాగంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఇద్దరి కానిస్టేబుళ్లపై దాడిచేసి గాయపరిచిన ఐదుగురు వ్యక్తులను మంగళవారం స్థానిక పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల ప్రకారం.. మండలంలోని అరూరు గ్రామానికి చెందిన 5గురు యువకులు గ్రామ స్టేజి వద్ద సోమవారం అర్ధరాత్రి రోడ్డుకు అడ్డంగా 3 బైకులను నిలిపి ఉంచారు. అదే సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్లు అక్కడికి చేరుకొని మీఇళ్లకు వెళ్లండని సూచించగా, వారు మీరెవరు మాకు చెప్పడానికంటూ బూతులు తిడుతూ కానిస్టేబుళ్లు రేగంటి నిరంజన్, శ్రీని వాస్‌పై దాడి చేసి గాయపరిచారు. సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొప్పుల మత్స్యగిరి, నార్కట్‌పల్లి నవీన్, కళ్లెం వీరస్వామి, ఎండీ సబీల్, వీర్లపల్లి శేఖర్‌ను మంగళవారం అరెస్ట్ చే సి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ మహేందర్‌లాల్ తెలిపారు.

కొనసాగుతున్న 'అమ్మ మాట - అంగన్‌వాడీ బాట'

మోత్కూరు : మండలంలోని పనకబండ, పాలడుగు గ్రామాల్లో మంగళవారం అమ్మ మాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. టీచర్లు లలిత, విజయలక్ష్మి, స్రవంతి, తుపాకుల రేణుకలు మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్ల చిన్నారులకు అందుతున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో ప్రజలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

రాఘవాపురంలో..

బీబీనగర్: మండలంలోని రాఘవాపురం గ్రామంలో ని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో మంగళవారం అమ్మ మాట– అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి రెండేళ్లు పైబడిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ షాహెదాబేగం పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల సేవలను వినియోగించుకోవాలి

ఆత్మకూరు(ఎం): అంగన్‌వాడీ కేంద్రాల సేవలను వినియోగించుకోవాలని ఐసీడీఎస్ మోత్కూరు ప్రాజెక్టు సూపర్ వైజర్ జ్యోతి అన్నారు. మంగళవారం మండలంలోని మొరిపిరాలలో అమ్మ మాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి అంగన్‌వాడీల ద్వారా అందుతున్న సేవలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ స్వప్న పాల్గొన్నారు.



బీబీనగర్: అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారులు

అడ్డగూడూరు : మండలంలోని డి.రేపాక గ్రామంలో మంగళవారం అమ్మమాట– అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కిశోర బాలలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరుతు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మధురమ్మ, గ్రామస్తులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మధురమ్మ , అంగన్‌వాడీ టీచర్లు కె.రజిని, సిహెచ్ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

మునిపంపులలో సామూహిక అక్షరాభ్యాసం

రామన్నపేట : మండలంలోని మునిపంపుల గ్రామంలో చిన్నారులకు అమ్మమాట– అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గాదె పారిజాత, అంగన్‌వాడీ టీచర్లు యాదాసు శోభ, ఎండీ బద్రున్నిసా, బాదె మంజుల, గాదె అలివేలు, మామిళ్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

యాదగిరిగుట్ట: ఆటో కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జై హనుమాన్ ఆటో యూనియన్, ఏఐటీయూసీ అనుబంధ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇళ్లు లేని అర్హులైన ఆటో కార్మికులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12వేలు ఇస్తామని చెప్పి అధికారం వచ్చి 7 నెలలు గడుస్తున్నప్పటికీ ఆవైపుగా ఆలోచన లేదని విమర్శించారు. యాదాద్రి కొండ పైన ఆటో స్టాండ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఆటో స్టాండ్ ఏర్పాటు చేసేందుకు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు గోపగాని రాజు, యూనియన్ నాయకులు మన్సూర్‌పాషా, ఇస్తారి, శ్రీనివాస్, అబ్దుల్ రహీం, ప్రదీప్, పల్లెపాటి సత్యనారాయణ, మల్లేష్, దిలీప్, వెంకటేష్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న గోరేటి రాములు

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పోరుబాట

ఆలేరురూరల్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే సీపీఎం పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ ఇక్బాల్ అన్నారు. మంగళవారం పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆలేరు మున్సిపాలిటీలోని కాటమయ్యనగర్, ద్వారకానగర్, 8వ వార్డు, 9వార్డులో పర్యటించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మొరిగాడి రమేష్, అశోక్, అంజయ్య, చెన్నరాజేష్, మల్లేషం, రాజు, పరుశరాములు, సిద్దులు, అంజమ్మ, చంద్రకళ, మంజుల పాల్గొన్నారు.

మంచినీటి సమస్యను పరిష్కరించాలి

రామన్నపేట : మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని సీపీఎం జిల్లాకమిటీ సభ్యుడు జెల్లెల పెంటయ్య కోరారు. మంగళవారం గ్రామంలో సీపీఎం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎర్ర రవీందర్, శానగొండ వెంకటేశ్వర్లు, పొట్లచెర్వు నాగయ్య, సాగర్ల శేఖర్, దావనూరి ప్రశాంత్, ఆకిటి మల్లేశం, శ్రీను, కొండగడప వెంకటేశం, నవీన్, జాల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

వలిగొండ : మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలందించాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. రోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటశం, గార్దాసు నర్సింహా, రాదారపు మల్లేశం, వేముల లక్ష్మయ్య, యాదయ్య, గణేష్, ఎదురుగట్ల యాదగిరి, శ్రీరాములు పాల్గొన్నారు.



రామన్నపేట : సమస్యలను తెలుసుకుంటున్న సీపీఎం నాయకులు

మినీ ట్యాంక్‌బండ్ పనులు పూర్తి చేయాలి

భువనగిరిటౌన్ : మినీ ట్యాంక్‌బండ్ పనులు పూర్తి చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. మంగళవారం సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పెద్ద చెరువును పరిశీలించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎల్లయ్య, వల్దాస్ అంజయ్య, సిపిఎం చింతల శివ ఈర్ల రాహుల్ కార్తీక్, సంతోష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల పీఏసీఎస్ సభ్యురాలు పల్లెర్ల అంజమ్మ(60) అనారోగ్యంతో మృతి చెందింది. ఈ మేరకు పీఏసీఎస్ తరఫున రూ. 30వేల ఆర్థికసాయాన్ని మండల అధ్యక్షుడు మందడి లక్ష్మీనర్సింహరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పల్లెర్ల స్వామి, అంగడి బాలమ్మ, సిబ్బంది సీఈఓ దంతూరి నర్సింహ, బోడ సంజీవ పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన తుంగ శ్రీను ఇటీవల మృతి చెందాడు. మంగళవారం మాజీ ఎంపీటీసీ బుడిగె రేణుక పెంటయ్య గౌడ్ రూ. 5వేల ఆర్థికసాయాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కలకుంట్ల పోచయ్య, సంపత్, గణేష్, శివ, కిరణ్, బాలరాజు, పాండు, గోర్ల రాములు, బాలనర్సు, రామిండ్ల బాలయ్య, ఉప్పలయ్య పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

భువనగిరి : ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో రూ. 2 లక్షలరుణమాఫీ చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ డిమాండ్ చేశారు. షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక వినాయక చౌరస్తా వద్ద ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తామని చెప్పి విధివిధానాల పేరుతో కాలయాపన చేయడం సరికాదన్నారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసాతో పాటు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని లేని పక్షంలో రైతులతో కలిసి ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, పట్నం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,జిల్లా అధికార ప్రతినిధులు నీలం రమేష్, భిక్షపతి, నరాల శ్రీనివాస కృష్ణాచారి, మల్లిక, నర్సింహ చారి, సంతోష్, సతీష్, సంతు, మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వేగేటు వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కుమార్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు జహంగీర్, తునికి దశరథ, బోగ శ్రీనివాస్, వి.నరేందర్, రాజు, శ్రీను, సృజన్, రమణ, కిషోర్, ఆంజనేయులు, సు రేందర్ రెడ్డి, రాజు, మురళి, మధు, రాములు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: రూ.2లక్షల ఏక కాలంలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మో ర్చా జిల్లా అధ్యక్షుడు పకీరు రాజేందర్‌రెడ్డి, కాధూరి అచ్చయ్య, కర్రె ప్రవీణ్, గుంటిపల్లి సత్యం, చంద్రమౌళి, బుచ్చిబాబు, ప్రభాకర్, మధు, మెమోజు నరేష్, భాస్కర్‌రెడ్డి, వాల్మీకి అజయ్, సురేష్, ఆలేటి కర్ణ, సుడుగు రాజిరెడ్డి, నరేష్, దొమ్మాట నరేష్, ప్రసాద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): రైతులకు ఏక కాలంలో ఎలాంటి షరతులు లేకుండా రూ. 2లక్షల రుణమాఫీ చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ, మండల కార్యదర్శి బూడిద నర్సింహ, నాయకులు మధు, సాయి, లోడి వెంకటయ్య, స్వామి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : షరతులు లేకుండా రైతులందరికీ ఏక కాలంలో రుణమాఫీ చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ డిమాండ్ చేశారు. రుణమాఫీకి సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేయడంపై నిరసిస్తూ మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆలె నాగరాజు, బీజేపీ పట్టణ, మండల అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేష్, నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, జంగయ్య, యాదయ్య, వెంకటేశం, ధనుంజయ్య, జంగయ్య, సత్తయ్య, కట్ట కృష్ణ, అమరేందర్‌రెడ్డి, మిర్యాల రవి, అయిలయ్య, పాండు, శ్రీధర్, వెంకట్‌రెడ్డి, భాస్కర్‌చారి, పాండు, ముత్యాలు, దశరథ పాల్గొన్నారు.

రామన్నపేట : షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ మదూరి ప్రభాకర్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం బీజేపీ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీకి షరతులు విధించడంతో సగానికి పైగా రైతులు నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, కిసాన్‌మోర్చా అధ్యక్షుడు సుర్వి మల్లేశం గౌడ్, శివక్రిష్ణ, అక్కెనపల్లి సైదులు, వనం అంజయ్య, జంగిలి సత్యనారాయణ, బట్టె రమేష్, ఏనూతల సురేష్, గురుకు సైదులు, రాపోలు రమేష్, ముగ్గు నర్సింహ, శ్రీశైలం పాల్గొన్నారు.

రాజాపేట : ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి మార్గదర్శకాల జీఓను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ కిసాన్‌మోర్చా అధ్యక్షుడు మెండు భగావాన్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కిసాన్‌మోర్చా ప్రధాన కార్యదర్శి జెన్న సిద్దులు, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, పాపిరెడ్డి, గుజ్జ రామచంద్రం, బింగి శ్రీనివాస్, బెడిదె కృష్ణ, శంకర్, లక్ష్మణ్, వినోద్, రాంరెడ్డి, బీరప్ప, శివ, శ్రీధర్, నాగరాజు, నవీన్, నరేష్ పాల్గొన్నారు.

మోత్కూరు : ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ షరతులు లేకుండా రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆ మంగళవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో రాస్తారోకో నిర్వహించి అనంతరం రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు పోచం సోమయ్య, బీజేపీ పట్టణ కార్యదర్శి చేకూరి మల్లేషం, తిరుమలేష్, కందుకూరి ప్రకాష్, నల్ల మాసిరెడ్డి, రాము, దశరథ, నిలిగొండ మత్స్యగిరి, పురుగుల కృష్ణ, అన్నెపు సత్యనారాయణ, పురుగుల చిన్న కృష్ణ, కొండల్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మేకల ఇమ్మానియల్, ఏనుగు బీరుమల్లు, ఓబీసీ మండల అధ్యక్షుడు మారాటి కుమారస్వామి, నవీన్‌కుమార్, నర్సింహ, నాగరాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని బీజేపీ కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు అనంతుల పాండురంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రుణ మాఫీ షరతులను వ్యతిరేకిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షులు తండ కష్ణగౌడ్, జిల్లా నాయకులు పీసరి తిరుమలరెడ్డి, రవీందర్, ఆలేటి నాగరాజు, మల్ల అశోక్, బాలరాజుగౌడ్, నర్సింహులు, రేగు ఉపేందర్, భూమండ్ల మురళీ ఉన్నారు.

బొమ్మలరామారం : పంట రుణాలను షరతులు లేకుండా ఏకకాలంలో మాఫీ చేయాలని డిమాండ్ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిమ్ముల రవీందర్ రెడ్డి, రంగా రామాగౌడ్, ఆనంద్ గౌడ్, మహేష్ గౌడ్, గోపాల్ గౌడ్, చీర గణేష్, రాజు, శ్రీశైలం, గణేష్, మధు పాల్గొన్నారు.

వలిగొండ : షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్, బందారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ, దంతూరి సత్తయ్య, కందుల తానేష్, బచ్చు శ్రీనివాస్, బొడిగె ఆనంద్, లింగస్వామి గౌడ్, మచ్చగిరి, కొత్త రామచందర్, వెంకటేశం, రంజిత్ రెడ్డి, దానయ్య, మల్లేశం, పోల్ నాగయ్య, పాటి వెంక రెడ్డి, రాజు, అప్పిశెట్టి సంతోష్, నరేష్, మల్లేశం శివకుమార్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: రుణమాఫీ మార్గదర్శకాలను వ్యతిరేకిస్తూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యం లో మంగళవారం మండల కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజు, కిసాన్ మోర్చా మండల ఆధ్యక్షుడు బీరయ్య, నాయకులు బచ్చనగోని దేవందర్, భాస్కర్ నర్సింహ్మ, దాసోజు వెంకటాచారి, శ్రీను, సంపత్‌రెడ్డి, యాదగిరి,నర్సింహ్మ, యాదయ్య, రాజు, మంజునాథ్‌రెడ్డి, శ్రీకాంత్, సాయి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి : రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు



యాదగిరిగుట్టలో..



మోత్కూరు : ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసి నినాదాలు చేస్తున్న నాయకులు



చౌటుప్పల్ : ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు



ఆలేరురూరల్ : ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

దోమల నివారణకు ఆయిల్ బాల్స్



వరద కాల్వలో ఆయిల్ బాల్స్ వేయిస్తున్న మున్సిపల్ కమిషనర్

మోత్కూరు : వర్షపు నీరు నిలిచిన ప్రదేశాల్లో దోమల నివారణ కోసం ఆయిల్ బాల్స్ వదులుతున్నామని మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని వరద కాల్వలో ఆయిల్ బాల్స్‌ను వేశారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్, వీరస్వామి పాల్గొన్నారు.

ఆస్పత్రికి వీల్‌చైర్, స్ట్రెచ్చర్ బహూకరణ

బొమ్మలరామారం : మండల కేంద్రంలో పీహెచ్‌సీకి మండల వైద్యాధికారి శ్రావణ్‌కుమార్ స్ట్రెచ్చర్, వీల్‌చైర్లను మంగళవారం అందజేశారు త్వరలోనే రిలీవ్ కానున్న నేపథ్యంలో ఆస్పత్రికి అవసరమైన వస్తువులను అందజేసినట్లు ఆయన తెలిపారు.

18న ప్రకాశం శర్మ సంస్మరణ సభ

మోత్కూరు : ఈ నెల 18న మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం లో నిర్వహించనున్న ప్రకాశం శర్మ 8వ సంస్మరణ సభను నిర్వహించనున్నట్లు సీపీఎం మండల, పట్టణ శాఖల కార్యదర్శులు గుండు వెంకటనర్సు, కూరపాటి రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు సామూహిక వ్రతాలు

భూదాన్‌పోచంపల్లి : పట్టణకేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణస్వామి దేవాలయంలో బుధవారం తొలిఏకాదశిని పురస్కరించుకుని సామూహిక వ్రతాలను నిర్వహించనున్నట్లు లక్ష్మీనారాయణస్వామి భజన మండలి అధ్యక్షుడు మహేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కండక్టర్ పై చర్య తీసుకోవాలి

భువనగిరి : మహిళా ప్రయాణికులను చిన్న చూపుతో చూస్తున్న ఓ కండక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రయాణికురాలు పచ్చిమట్ల ఉదయబాను మంగళవారం ఆర్‌ఎంకు వినతి ప త్రం అందజేశారు. మహిళల పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని పత్రంలో పేర్కొన్నారు.